7. బీదసాదల కెల్లరకు – మా గృహమెప్పు – డాదరణాస్పదమై యుండ = నీ దానాసారంబు – నెఱవర్షించిన కొలఁది – నౌదార్యగుణము మా – యందుఁ బెంచుము సొరిది ॥దేవా॥

8. నక్కలకు బొరియలుండు – దివి పక్షులకుఁ – జక్కని గూళ్లునమరు = నొక్కింత [1]యిక్కనా – కెక్కడలేదనిన – చక్కని నరసుతమా –సదనంబు నకు రమ్ము ॥దేవా॥ – దాసరి మోజెస్

## 568 గృహ ప్రవేశము

రా –శ్రీరాగము (చాయ :ఆలించు దేవా) తా – అట

దీవించు దేవా – నీ బిడ్డలను దీవించు దేవా = దీవించుమీ గృహము – దేవపుత్రుల మంచి – స్థావరంబుగ వెలసి – సత్యకాంతుల బరుప ॥దీవించు॥

1. నీవే యీ గృహమునకు – నిత్యతలపతివంచు – నేవేళ నీ మనసు – నెరిగి జీవింపగ ॥దీవించు॥

2. సంభాషణలవేళ – సన్నిహితుడా నీకు – సంబరంబును – గూర్చు సద్వా క్కులను బలుక ॥దీవించు॥

3. భోజన సమయమున – భూరి ప్రేమతో నిన్ను– పూజ్యుండౌ యతిధిగ పూజసల్పుచు బిలువ ॥దీవించు॥

4. ఇరుగుపొరుగులనెల్ల – పరవారివలెగాక – పరమాత్మనీసుతుల – వలె జూచి ప్రేమింప ॥దీవించు॥

5. అనుదిన ప్రార్థన – లందు శ్రద్ధాభక్తు – లను జూపి క్రైస్తవ – యనుభవంబుల నొంద ॥దీవించు॥

6. క్రైస్తవగృహ విధులీ – గృహమున నెరవేర – విస్తారమగు కృపను –వీర లందరి కొసగి ॥దీవించు॥

7. ఆయురారోగ్యంబు – లాత్మైశ్వర్యములిచ్చి – ఈ యూర వీరు నీకింపగు సాక్ష్యము నియ్య ॥దీవించు॥ – పి.పి. శుభామణి

[1]ఇల్లు



# దాతృత్వము

## 569 పుచ్చుకొనుటకన్న ఇచ్చుట ధన్యత

రా –మిశ్రమ తా – ఆది

ఇలఁ పుచ్చుకొనుట కన్న – నెంతో యిచ్చుటయే ధన్య మన్న = తులలేని భక్తి మీర – చెలువైన రక్తి దీర – నలలారు కూరిమితో మరి పేరి మితో – మెలంగినచో – నెలమిని బ్రభుఁ డిడుఁ బలు దీవెనల ॥నిల॥

1. పొడగాంచి చుక్క జ్ఞానులు –కరము – నడిచి నడచి కానుకలు = నిడి బాలనృపునిమ్రోల – పడి మ్రొక్కి మోడ్చి కేలఁ – గడు నిత్యభాగ్యమును సౌభాగ్యమును – గడించికదా – వెడలి రమందానందముతోడ ॥నిల॥

2. మును పేద విధవ చాల – భక్తి – నొనరంగ గుడి చందాలఁ = దన జీవనం బై యుండు –నెనరాని కాసులు రెండు – మనసార నర్పించె సమర్పించె – మనశ్శాంతిన్ – గని యేసు క్రీస్తుని వరముల బడసె ॥నిల॥

3. తనయ నీదు హృదయంబు – నాకి – మ్మనె దేవుఁడె యనయంబు = మన సొప్పి మన కానుకల – మారాడక మన సకల – మును నీయఁ గావలయున్ బ్రభుడాయవలెన్ –మనం బలరన్ – సణుగక గొణుగక వర్ధిలు కొలఁది ॥నిల॥

– మల్లెల్ల దావీదు

## 570 దాతృత్వము

రా –నవరోజు (చాయ :యేసుక్రీస్తు దొరికితేను) తా – ఆది

ఇయ్యుడి మీకియ్యబడునని – ఇయ్యగల శ్రీ యేసు ప్రభువు = నెయ్యముతో తన – శిష్యవితతికి – నయముమీర జెప్పినట్లు ॥ఇయ్యుడి॥

1. మొదట పరముని నంతునియ్యరే – సదమల హృదయంబుతోడ = సదయు డగు మన పరమతండ్రి – ముదమతోడ నంతయు నిచ్చున్ ॥ఇయ్యుడి॥

2. శక్తికొలది నియ్యవలెనని – భక్తులందరితోడ జెప్పె = భక్తితోడ ప్రభుని సేవకు– శక్తికొలది నియవలెను ॥ఇయ్యుడి॥